# అంతలోవున్నది

శామ్, తన పై అధికారి కొడుకు పుట్టిన రోజని భార్య నిర్మలని వెళ్ళి రమ్మన్నాడు. నిమ్మీ అయిష్టంగానే వొప్పుకున్నది. వెళ్ళబోయే ముందు

"నన్ను బొట్టుపెట్టి పిలవలేదామె." అన్నది.

"మీ ఆవిడను పంపించూ అని ఫోన్ చేస్తే, బొట్టుపెట్టి పిలిచినకన్న గొప్పగదూ, వెళ్ళిరా! ఈ ప్రెజెంట్ తీసికెళ్ళి యియి రంగు కాగితం చుట్టివున్న పొట్ల మందించాడు రామ్.

నిర్మల వెళ్ళి రెండు గంటలపైనే అయింది. రిక్షాలో వెళ్ళి రావటానికీ, కాసేపు అక్కడ కూచోటానికి కలిపి గంటకన్న యెక్కువ పట్టదు. తన యిల్లు మెయిన్ రోడ్‌మీదున్నది. రిక్షాలందే అవకాశమున్నది.

చీకటి పడింది. లైట్లు వెలిగినై. శామ్ లైటువేశాడు. నవల చదువుతూ వాకిలి పక్కగా కూచున్నాడు. గేటు చప్పుడైనప్పుడల్లా దృష్టి అటుపోతున్నది.

నవల మంచి పట్టులో వున్నది. హీరో తాను చేసిన తప్పులకి హీరోయిన్ ముందు సంజాయిషి యిచ్చుకుంటున్నాడు. తనకి దురుద్దేశం లేదంటున్నాడు. శామ్ యేకాగ్రతతో చదువుతున్నాడు. నిమ్మీ ఇంట్లోకి దూసుకుపోయింది.

సెంటు వాసనకి నిమ్మీ వచ్చేసిందని తెలిసింది. శాకుకేమీ అంతుపట్ట లేదు. గాజుల గలగలలు పట్టుచీరల పరవరలు వినబడగానే లేద్దామనుకొన్నాడు. గంటసేపు ఒకే పొజిషన్లో కదలకుండ కూచోటం వల్ల నడుం పట్టుకుపోయింది, రాచుకుంటూ లేచాడు తలుపు గడియ పెట్టి వంటింటివేపు వెళ్లాడు,

పట్టు చీరన్నా మార్చుకోకుండా భార్యా నిమ్మీ తిండి పడేస్తున్నది. ఒక్కటే పళ్ళెం బెట్టి, కుంభం తోడినట్టు పళ్లెం నిండా అన్నం పెట్టేసింది దాంతో నిమ్మీకి కోపం వచ్చిందని శామ్‌కి అర్థమైంది, రెండో పళ్ళెం, గ్లాసూ బల్లమీదుంచి భార్యా నిమీ వంక చూశాడు.

నిమ్మీ మూతి బిగించి ముక్కు పుటాలు కదిలిస్తున్నది"
"'యేం జరిగిందీ?' అన్నాడు జవాబులేదు"

''దుస్తులు మార్చుకురా, నాకు శోషరావటం లేదు'' వినబడినట్టు లేదని రెక్క పట్టుకొన్నాడు. ఒక్క గుంజుగుంజుకొని జారింది. విసురుకెల్తూ తలుపుకొట్టుకుని కిందపడింది. శామ్ లేవదీశాడు.

"దెబ్బ తగల్లేదు గదా. యేంజేశానూ?"
"వెళ్ళనంటుంటే వాళ్ళింటికి వెళ్ళేదాకా చంపేశారు."
"ఇంటికెట్లా వచ్చా మరీ. పద యేదీ నీ ఫుల్‌వాయిల్?"

స్టాండ్‌మీది చీరా జాకెట్టూ అందించి వచ్చాడు శామ్. నిమ్మీ వచ్చే లోపల తన పళ్ళెంలోవన్నీ సగం సగం తీసి పక్క

పళ్ళెంలో సర్దాడు. నిమ్మీ వచ్చింది. స్టౌ వెలిగించింది. శామ్ అల్మారలోని అప్పడాల డబ్బా వడియాల డబ్బా అందించాడు.

"ఆ బొమ్మ వో దండగా నే వెళ్ళటం మరో దండగా." అన్నది.

"ఆ బొమ్మకేం యాభై రూపాయలు. నువ్వెళ్ళినందు వల్ల చాలా లాభించింది. ఆఫీసర్ల భార్యలను పరిచయం చేసుకుని వచ్చావు" తింటూ అన్నాడు శామ్.

స్టౌ ఆర్పింది. "మీ యాభై రూపాయల బొమ్మ బర్త్‌డే చేసుకుంటున్న పిల్లవాడి కంటికన్నా ఆనింది గాని పిల్లవాడి తల్లికది యాభై పైసల బొమ్మల్లే తోచింది. నా వంకన్నా చూడలేదావిడ. కూచో అనన్నా అనలేదు. నేనీ వూరు వచ్చినప్పటి నుంచీ ఆవిడ తరహా వింటూనే వున్నాను."

వడియాలు నలిపి కలుపుకుంటూ అన్నది. "ఫార్మల్‌గా చెప్పి వుంటుంది. వెళ్ళక్కర్లేదు అంటే విన్నారా?"

"అంతగా నొచ్చుకొనక్కర్లేదేమో".

"యెంతసేపు కూచోను. నాకు యెవరూ తెలియదు పని అందుకుంటే పలకరిస్తుందేమోనని, అందుకున్నాను యెరగనట్టుండిపోయింది" తినేస్తూ అన్నది.

"సందడి గదూ. అందర్నీ పలకరించటంలో మరిచి వుంటుంది" నచ్చచెప్ప జూచాడు.

నేనూ అలాగే అనుకున్నాను. విసుగేసింది. యెదురుగా వెళ్ళి, 'వెళ్ళి వస్తానండీ!' అంటే అపుడు, మిగిలిపోయిన మిక్చరూ, విరిగిపోయిన స్వీట్ ముక్కలూ పోగుజేసి, కాగి తప్పళ్ళెంలో పోసి చేతికిచ్చింది. యెవర్నో సాగనంపటానికి వీధిలోకి వెళ్ళిపోయింది. నిమ్మి మజ్జిగా అన్నం తినేస్తూ పెరుగ్గిన్నె శామ్ వేపు నెట్టింది.

మనింటికామె వస్తే మాత్రం నెత్తిన బెట్టుకోవాలి. ముద్దు జేయాలి. రుచి అయినవి తినేవీ, తాగేవీ యివ్వాలి.

మరి అధికారి భార్యా నెట్లా చూస్తారూ? అని భార్యవంక నవ్వుతూ చూశాడు.

మీరు చూచుకోండిహినించీ. ఇదేం న్యాయం? మీకావిడ అధికారేమో గాని నాకేం గాదు.

అందరి స్వభావాలు యెంజాయ్ చేయాలి.

మీరు ఎంజాయ్ చేయండి. నేను నన్ను గౌరవంగా చూసేవాళ్ళనే గౌరవిస్తాను. నిర్మ లేచింది.

అందులో గొప్పేముంది? ఇస్తినమ్మ వాయినం, పుచ్చు కుంటినమ్మ వాయినం. శామ్ లేచాడు.

మీతో నే వాదించలేను. మరోసారి మీ అధికారిణి ఫోన్ చేసి రమ్మంటే మీరే వెళ్ళండి. ఆ మిగులు వాయినం మీరే తిని రండి. నిమ్మి బెడ్‌రూమ్‌లో దూరింది

శామ్ అన్నీ సద్ది లైట్లార్పి, తలుపులు బిగించి, బెడ్ రూమ్‌లోకెళ్తే, నిమ్మి ముసుగుతన్ని పడుకుంది.

అప్పుడే నిద్రా! ఇంకాసేపు వాదించవూ?

నిమ్మి ముసుగులోనించే జవాబిచ్చింది.

మీ ఆశయాలు మీవి, నా ఆశయాలు నావీ. యెవరేం చేసినా సంతోషిస్తారు. మళ్ళీ మా ఆఫీసరుగారి భార్యామణి యేదో పనిమీద వస్తుందీ, మిమ్మల్ని గౌరవంగా చూస్తుందేమో, మీరే ఆవిడ కాళ్ళు గడిగి నెత్తిన చల్లుకోండి. అటు తిరిగింది.

నీకు జెలసీ. నన్నూ అందలమెక్కించలేదు. అన్నాడు మీదకు వంగి.

మీకూ లేక గౌరవం, నాకూ లేకా, వాళ్ళింటికి నేనెందు కెళ్ళాలీ? అర్థం లేని పని.

మా నాన్న నాకు పెళ్ళి జేయటం అర్థం లేని పని. 'ఇప్పుడే వద్దు. మంచి హోదాలోకి వెళ్ళాక చేసుకుంటా, నా పెళ్ళాన్నందరూ గౌరవంగా చూడవద్దా?' అంటే వింటేనా? చెడిపోతానని చేసేశాడు. ఇపుడు చెడటం లేదూ? ఒక చేయి అవతలివేపు వేసి అన్నాడు.

నిమ్మి ముసుగు తీసి చూసింది శామ్‌ని.

నన్ను చేసుకునేనా చెడిపోయిందీ? అదుగో ఆ మంచం మీద శయనించండి. గోడకానించి వున్న నులకమంచం, కాళ్ళకాట తాడు తెగింది చూపించింది.

కళలు మార్చటం, యే యెండకా గొడుగు పట్టటం నీకు రాదూ. నన్ను పట్టనిచ్చేట్టు లేవు. ఇంకెట్లా బాగుపడతాం? తల మీద రాస్తు అన్నాడు.

'బాగుపడాలంటే భాగ్యవంతులూ,ఆఫీసర్ల పెళ్ళాల తోకలు పట్టుకు తిరగాలా. వాళ్లెంత ఇన్‌డీసెంట్‌గా మాట్లాడినా వూరుకోవాలా. నా వల్లగాదు.''

వూరుకుంటున్నట్టు కనిపించాలి. సమయం చూసి బిగిసి పోవాలి. అన్యాయంతో పోరాటం అలానే చేసేది. వొప్పుకుంటుందనే ఉద్దేశంతొ అన్నాడు.

నిమ్మీ రాజీపడలేదు. మీయిష్టం నేనిహ వెళ్ళను. పై అధికారికి వణకటంలో అర్థమున్నదేమో గాని, ఆయనే పెళ్ళానికూ్కడా యెందుకూ? డిగ్రీ వున్నదా ఆమెకూ. డబ్బున్నదేమో? అని ముసుగేసుకున్నది. "మా నిమ్మీ హోమ్‌సైన్సుతో బియస్సీ ఫస్ట్‌క్లాస్‌లో పాసైంది. యేదో వాళ్ళనాన్నకి మనీలేక, నాకిచ్చాడుగాని కలక్టర్నో, గవర్నర్నో పెళ్ళాడాల్సిన పిల్ల. దాన్ని మీరు గౌరవంగాచూడండి. అని నేనామెతొ చెప్పుతాలే అన్నాడు

గేలి చేస్తున్నాడని నిర్మల ముసుగు తీయలేదు కొత్తగా పెళ్లై కాపరానికొచ్చింది నిర్మల. బ్రహ్మచర్యంలో వసలేదని తెలుసుకున్న శామ్, రాజీ బేరం పెట్టాడు. తప్పక ఒక రోజున, ఆవిడ నీ కాళ్ల మీద పడేట్టు చూస్తాను. ప్రస్తుతానికి ఈ దీనుణ్ణి క్షనికరించు, ఇవి చేతులుగావు. అన్నాడు.

నిర్మల ముసుగు తీసింది. అతని చేతులు తొలగించి పకపక నవ్వింది. ఇవి చేతులా? కాళ్ళా అని వాకూ సంశయముగా వుందండీ తన చేతులతని మీద వేసింది.

2

శామ్‌లో ఒక బలహీనతవున్నది. కొత్తకారు చూస్తే దాన్ని డ్రైవ్ చేయనిదీ తోచదు. ఆ వీక్నెస్ కనిపెట్టిన సూపరిండెంటు కాంతారావుగారు, తన యానభై వేల కారు డ్రైవరుకప్పగించడం

యిష్టం లేక, నేర్పుగా శామ్‌కి పనిచెప్పాడు.

శామ్! నాకారులో కాన్వెంట్‌కెళ్లి పిల్లల్ని, తీసుకురాగలవా యెంతా ఫిఫ్టీన్ మినిట్స్.

నాలుగున్నరకల్లా పని ముగించాడు. శామ్ సంతోషంగా కారుతోలి పిల్లల్ని తెచ్చాడు.

కాంతారావుగారు చక్రం పట్టి శామ్ యింటిదాకారా, టీ తీసు తీసుకుని సైకిల్‌మీద వెళ్దువుగాని అన్నారు.

మారు మాటాడకుండా వెనక సీట్లోకి చేరాడు శామ్.

బంగ్లా బయట లాన్స్ మీద నిలబడి పిల్లలు ఆడుతుంటే చూస్తున్నాడు శామ్. టీ తాగినా సైకిలు కంటబడలేదు.

బంగ్లాలోనుంచి ఆఫీసరు దుస్తులు మార్చుకు వచ్చాడు.

శామ్ నాకు టెన్నిస్‌కి టైమైంది. అదుగో ఆషెడ్‌లో ఆఫీస్ సైకిలున్నది. దానిమీద క్లబ్‌కి వచ్చి, కారు ఇంటికి తేవాలి ఇవాళ డిన్నరున్నది. నువ్వు గూడా డబ్బు కట్టేశావు. యెయిట్ థర్టీకి, మా ఆవిడనూ, మీ ఆవిడనూ, ఫ్రెండ్స్‌నూ క్లబ్‌కి తేవాలి.

కారు స్టార్ట్ చేశాడాఫీసరు. అది కదలలేదు.

బ్యాటరీ డౌనైనట్టున్నదే పిల్లలు హారన్ మోగించారేమో? అందాకా నెట్టు శామ్. మీ అమ్మగారు ఫ్యూన్నెటో తోలినట్టున్నది డ్రైవరెటో ఉడాయించాడు. వీడిని డిస్మిస్ చేయాలి. అంటూ నవ్వుతున్నాడు.

శామ్ తన ఇస్త్రీ దుస్తుల పంక చూచుకొన్నాడు. తప్పదన్నట్టు, జేబులో కర్చీఫ్ తీసి కారుమీద వేసి నెట్టుతూ వెళ్ళాడు అధికారి మెచ్చుకున్నాడు.

శామ్! కారు మనిద్దరం వాడుకుందాం. నువ్వు పొద్దునా, సాయంత్రం రారాదూ.

కారు స్టార్టయిండి. శామ్ చేతులు తీశాడు. షర్టూ, ఫ్యాంటూ దులుపుకున్నాడు.

క్లార్క్ పెళ్ళాన్ననే చిన్న బుచ్చుకునే నిమ్మి, ఫ్యూన్ ప్లస్ డ్రైవరునని తెలిస్తే యేమంటుందో అని నవ్వుకున్నాడు శామ్.

అరింటికల్లా వస్తానన్న శామ్ రాలేదు. యేడు గంటలయిం ది. నిర్మల యింటి ముందు లైటు వేసింది. మిలమిల మెరిసే కొత్తకారు తలుపు మూసి వస్తున్నాడు శామ్. నిలబడి పోయింది. మెట్లెక్కి వచ్చి లోపలికి లాక్కొచ్చాడు.

"ఆఫీసర్స్ క్లబ్‌లో డిన్నరున్నదంటినే. ఇవాళే. ఇంకా తయారు కాలేదేం? కార్లో తీసికెళ్తా." అన్నాను.

నిమ్మీ మొహం కరెంటు తక్కువైన బల్బులాగా వెలిగింది.

"మీరు వెళ్ళిరద్దురూ. అక్కడికి క్లర్కుల పెళ్ళాలు రారేమో. నేనొక్కతేనే అవుతాను నెలల పిల్లాడిని తెచ్చుకుంటే నవ్వరూ?" అని తప్పించుకోబోయింది.

"పనిపిల్లను కాపలా వుంచుతాను. డబ్బు కట్టేశాను. తిని రాకపోతే నష్టం గదూ. నీవెన్నడూ చూచి యెరుగని వంట కాలూ, ఆటపాటలూ, బొమ్మలాటలూ అన్నీ మిస్ అవుతావు." కుర్చీలో కూచుని నవ్వుతున్నాడు.

నిమ్మీ నవ్వింది. "బురిడీ వేస్తున్నారే. పదేళ్ళ పిల్లమీద పిల్లాడిని వదిలిరాను. పొద్దున్నే వళ్ళు నలపరిస్తున్నాదంటిరి. మీరు మానేస్తే మంచిది."

కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించటానికి అందరూ రావా ల్సిందే అన్నారు సెక్రెటరీ. కారులో మనమిద్దరమే.

లేచిపోయి పక్కింటి మామ్మగార్ని పిలుచుకొచ్చాడు.

"వదిన్నరకల్లా వచ్చేస్తాం మామ్మగారూ. పాలు పట్టటం వక్కమార్చటం అంతే. పిల్లాడు బుద్ధిమంతుడు. యేడవడు" అన్నాడు.

"వెళ్ళిరామ్మా! అబ్బాయి సరదా పడుతున్నాడు. పిల్లాడిని కనిబెట్టి వుంటా. పాలు పడతా. ఫ్లాస్కు యివ్వు" అని ప్రోత్సహించింది మామ్మగారు.

నిమ్మీ రంభల్లే తయారై వచ్చింది. కారు ముందు సీటులో యవ్వనుడైన భర్త పక్కన కూచుని సర్వం మరిచింది.

కారు బయలుదేరింది.

మనం గూడా కారు కొనుక్కుందామండీ. బస్సు కోసం పడిగాపులు పడీ పడీ కాళ్ళు పీక్కుపోతూ వుంటై.

యెదురుగా వచ్చి, వక్కగా తప్పుకుని పోతున్న కారు హెడ్‌లైట్సు నిమ్మీ మొహం మీద పడినప్పుడు శామ్ చూశాడు.

సంపద యెంత సంతోషాన్నిస్తుందీ? పరాయి కార్లో వెళ్తుంటేనే నిమ్మీకి యింత సంబరం కలిగిందే! స్వంత కార్లో వెళ్తుంటే యింకెంత గర్విస్తుందో, ఆ కళ్ళు యింకెంత బాగా మెరుస్తాయో! అనుకుని నవ్వుకున్నాడు శామ్.

నవ్వుతున్న శామ్‌ని నిమ్మీ చూసింది.

నవ్వుతారేం? కొనుక్కోలేమా? అన్నది.

యేనుగొచ్చిందంటే దొడ్లో కట్టేయమన్నాడుట. పిల్లాణ్ణి కనేసినట్టు కారు కొనేయగల ననుకుంటున్నావు. మీదంతా చిత్రం. పిల్లాడిని తేలిగ్గా కనేశానంటారా? పదినెలలు మోయాలి. మూడోనెల వెళ్ళేవరకు జాగర్తగా పెంచాలి.

యనభై వేలు యెన్ని నెలలో కూడబెట్టగలవూ?

నిమ్మీ మొహం కాంతి తరిగింది. రాళ్ళలోలాకులాడలేదు.

పోనీ మీ నాన్ననడిగి అప్పు తెచ్చుకో. వాయిదాల పద్ధతి మీద తీర్చేద్దువు గానివి.

నిమ్మీ చీర అంచు దిద్దుకుంటూ తల వంచుకున్నది.

అన్ని వేలా? వద్దులెండి అన్నది.

అప్పుడే తోక ముడిచేశావేం?

గోళ్ళ పాలిష్ చూసుకుంటూ, నేనేదో రెండు వేలను కున్నాను అన్నది.

పాపం యెంతాశ పడ్డావూ?

రద్దీగా వున్న వంతెన దగ్గర, హెడ్‌లైట్స్ ఆర్పనూ వెలిగించనూ, హారన్ కొట్టనూ చేస్తున్నాడు శామ్.

మరి శామలాంబగారు వాళ్ళ కారు రెండువేలకే అమ్మేశామన్నది అనడిగింది.

కారు సాగింది. శామ్ అడిగాడు. సి. యి. గారి కారేనా? రథమంత వుంటుందీ? అది గాలన్ పెట్రోలూ గడగడా తాగేసి పదిమైళ్ళు పోయి పరాకుగా నిలబడుతుంది. కారు మలుపు తిప్పుతూ స్లో చేశాడు.

"గాలన్ పెట్రోలుకి యిదెన్ని మైళ్ళు పోతుందేం? నూరు మైళ్ళా? మళ్ళా లోలకు లాడించింది నిమ్మీ.

"టౌన్లో ముప్ఫయి అయిదూ, తారు రోడ్డుమీద, హైవే మీద నలభై అయిదూ.

స్లో చేసి, తీసివున్న గేటు లోపలికి పోనిచ్చి కారు ఆపాడు శామ్. తలుపు తీస్తే, వయ్యారంగా దిగి, పరిసరాలు చూస్తు నిలబడింది నిమ్మీ.

అందమైన గేటు కవతలా యివతలా, కార్లూ, జీపులూ పెద్ద ట్రక్కూ వున్నాయి. దీపస్తంభమున్నది. పూల మొక్కల మధ్య పిల్లలు పరుగెత్తుతున్నారు. వరండా మెట్లు దిగి వస్తు విమలాదేవి కలయ జూసింది. సమావమైన యెత్తూ, లావూ, మనిషి యెరుపు పూలు కుట్టిన చీర, అలాంటిదే జాకట్టూ కాళ్ళకి అకు చెప్పులు, చేతికి రిస్టువాచీ, చట్రింబెట్టి చుట్టిన చుట్ట. కాసిని విలువైన నగలు."

తాళాల గుత్తి ఆడిస్తూ వచ్చింది.

"శామ్! ఇంతసేపెక్కడ తిరుగు తున్నావు. వూరంతా చక్కర్ కొడుతున్నావా? యెంత సేపటి నుంచీ, వెయిట్ చేస్తు న్నాం. నీకొచ్చారిచ్చావని యేడింటికే ఫోన్ చేశారే?"

శామ్ చిరునవ్వు చిందిస్తూ నమస్కారం చేశాడు.

ఫోన్ చేస్తారండి. కార్ కీస్ అందింది యేడూ అయిదు నిముషాలకి. టైమ్ చూడండి యేడున్నర అయింది. మీరున్న

వళంగా కారులో యెక్కితే యెనిమిది కాక ముందు మిమ్మల్ని క్లబ్‌లో దించేసి తాళమిచ్చేస్తా."

విమలా దేవి వినబడనట్టు చూసింది. అన్ని భాషలూ కల గాపులగం చేసి, అరుస్తూ, వళ్ళంతా కదిలించుకుంటూ, అక్కడు న్న స్త్రీలకేదో చెప్పింది. ఇంట్లోకి పోయింది. తలుపులుముయ్య లేదని నౌకర్లమీద అరిచింది.

బయటికొచ్చి మెట్లు దిగింది. తర్జనితో చూపుతూ యెవరె వరు యే వాహనంలో రావాలో ఆర్డర్ వేసింది. తన కారు దగ్గర కొచ్చింది. కొత్తగా వెలసిన దేవతను చూసినట్లు నిమ్మీని చూ సింది. యెగాదిగా చూసి మొహం చిట్లించింది

"ఇదెవతె? సర్వెంటా? దీంతోనేనా తిరిగావూ కార్లో."

"ఇది నా పెళ్ళామేనండి. ఇంత గొప్ప సర్వెంటును ఎం గేజ్ చేయాలంటే మంచిహోదాలో వుండాలి. సూపరింటెండెంటు గారు నాకూ, దీనికీ డబ్బు కట్టించారు." శామ్ నవ్వుతూ జేబులో చెయ్యి పెట్టి రశీదు తీశాడు.

చూసే అలవాటు లేనట్టు విమలాదేవి యేనుగంత వాహనా న్ని నిమ్మీకి చూపించి.

"నువ్వా ట్రిక్కులో రా." అన్నది.

నిమ్మీ వెర్రిమొహం వేసింది.

నిమ్మీకి యింగ్లీషు అర్థం గాదనుకుని తెలుగులో, అర వంలో, హిందీలో చెప్పింది. నిమ్మీలో కదలిక లేదు జబ్బ పట్టుకుని బరబరా లాక్కెళ్ళింది. ట్రక్ ఫ్రంట్ సీట్ తలుపు

తీసి యెక్కమంది. యెక్కగానె ధన్‌మని తలుపుమూసింది. డ్రైవర్ కి సంజ్ఞచేసింది.

గడ్డం మీసం నెరిసిన, పులివంటి సిక్కు డ్రైవర్ని నిమ్మి కళ్ళింత చేసుకొని చూసింది.

విమలాదేవి కర్చీఫ్ కోసమూ, హాండ్‌బాగ్ కోసమూ యిల్లంతా చిందులేసింది. గొంతుచించుకున్నది. తాళంవేసి వచ్చి తనకార్లో కూచున్నది.

సోనీయ్‌శామ్! నీ వైఫ్‌కి నచ్చచెప్పేటప్పటికి లేటయింది. దారిలో యింకా పికప్ చేసుకోవాలి. అన్నది,

కారు నిమ్మీకూచున్న ట్రక్ పక్కగా డ్రైవరున్న వేపు రాగానే, "సంగ్! అమ్మని క్లబ్ గేటుటుముందు దింపేయ్!" అని కేక బెట్టి చెయ్యి తిప్పింది.

తన శామ్‌ని అనుకుని యిరికి కూచున్న ఆ నడివయసుక్కారాలిని, కారులోని తక్కిన నారీమణులను నిమ్మీ అసూయతో చూసింది.

3

నిమ్మీకి డిన్నర్‌లో పాల్గొనటం చాతకాలేదు. అరలీటర్ డ్రింకు యిచ్చాడు క్లబ్ ఫ్రెన్. సర్వర్ వచ్చి కప్పు సూపు అందించాడు. వాటితోనే ఆకలి చచ్చింది. బల్లల మీదన్నీ అమిర్చారు. యేమేమి తినగలనూ అని ఓసారి రౌండ్ తిరిగి

చూసింది. తోటివారిని గమనించి, పళ్ళెంలో అన్నీ పెట్టుకుని వచ్చి తింటుంటే అన్నీ కలిసిపోయి రుచీ పచీ లేదు. నుంచుని తినటం అవస్థ అయింది. రెండోసారి వడ్డించుకోవాలంటే ఆఫీసర్ల మధ్యకి దూరాలి. పోలీస్ ఆఫీసర్లు, యూనిఫామ్ చూసి వెనక్కి వచ్చింది.

ఒక ఆఫీసరు నిమ్మి బెదురుచూపులు గమనించి, వెంట బెట్టుకెళ్ళాడు. కావాల్సినవి తీసుకునేదాకా పక్కనే వున్నాడు. ఇవతలికి తెచ్చాడు. నిలబడి తింటూ అడిగాడు.

మీకు పార్టీ యెంజాయ్ చేయటం కొత్తా? కుర్చీ ఖాళీ కాగానే ఆక్రమించండి. రుమాలు ఒళ్ళో వేసుకుని ప్లేటుంచి చేత్తోనే తినచ్చు. అయిస్ వాటర్ గ్లాస్ కింద వుంచచ్చు. తన కోసం తెచ్చుకోటానికి వెళ్ళిపోయాడు.

మరో పదినిమిషాల్లో మరో ముగ్గురాఫీసర్లు పలకరించారు. ప్లేటు అవతల పెట్టించి, కొళాయి చూపారు. చేయి కడిగించారు. టవల్ చూపారు. బీడాల ప్లేటందించారు.

అదంతా గమనిస్తున్న కుసుమ మున్సిఫ్ భార్య, విమలా దేవిని మోచేత్తో నెట్టి అడిగింది.

యెవరండీ, ఆ కొత్త బ్యూటీ?

మోడరన్ హెయిర్ స్టయిల్, లిప్‌స్టిక్, రెడ్ ఛీక్ పూసుకోటం రాకపోయినా, పబ్లిసిటీ సంపాయించిందే అని యీసుతో చూసింది విమలాదేవి.

అదా? అది మా డ్రైవర్ పెళ్ళాం. యెన్నడూ, విందు యెరగననీ, డిన్నర్‌కి వస్తాననీ, నా కాళ్ళు పట్టుకుంటే, నన్ను నిలదీసేదెవరని, నా గెస్ట్‌గా తెచ్చాను. మా యింట్లో నా చేతి కింద పని జేస్తుందిలే. అన్నది.

క్లబ్ సెక్రెటరీ వచ్చాడు. క్లబ్ చూతురుగాని రండి. అని వెంటబెట్టుకెళ్ళాడు. గెస్ట్‌రూమ్, బిలియర్డ్స్ ఆదే హాలూ, పేక ఆడే హాలూ, అర్ధచంద్రాకారంగా వున్న పెద్ద వరండా, పేర్చి వున్న ఫేము కుర్చీలూ చూసింద్.

అంతావచ్చి కుర్చీలాక్రమిస్తున్నారు.

ఆడేఆట వివరాలు చెపుతున్నాడు సెక్రిటరీ. తంబోలా నల్లబల్లమీద పందిపిల్లబొమ్మ బాక్‌పీస్‌తో గీసి వుంటుంది. తోక వుండదు. కళ్ళకుగంత కట్టించుకుని బాక్‌పీస్ అకదుకుని వెళ్లి తోక గీయాలి. నిమ్మీ కళ్లు శామ్‌కోసం వెతుకుతున్నాయి.

డిశంబర్ చివరిరోజు. మంచుపడుతున్నది. ఆకుబీడాలో సున్నం యెక్కువై, మొదటిసారి నమలి మింగిన రసంవల్ల నిమ్మీకి డెక్కు పెట్టింది.

కుడివేపుగా చూసింది. విమలాదేవి తక్కినస్త్రీలూ కంట బడ్డారు. పిలుస్తుందేమో వెళ్ళి కూచుందా మనుకున్నాది. ఆమె పక్క వారితో వాగుతున్నాది. వళ్లంతా కదులుతున్నాది. చేతు లాడు తున్నాయి.

నిమ్మికి యింటికెళ్లి పోవాలనిపించింది. టైమ్ చూస్తే పదకొండు. హ్యూన్ కనిపించాడు.

"శామ్‌గారి నెరుగుదువా? పార్టీకొచ్చారా?"

"పిలుచుకు రమ్మన్నారా?"

"వద్దు, యెక్కడున్నారో చూపితే చాలు."

చెట్ల కొమ్మల మీద రంగుదీపాల తోరణాలు వేలాడు తున్నాయి. నౌకర్ శామ్‌ని చూపి వెళ్లిపోయాడు.

బానెట్ యెత్తివున్నది. లోవల సెర్చ్‌లైట్ వెలుగు తున్నది. శామ్ వంగివున్నాడు. చప్పుడు వినబడలేదు. మీద చెయ్యి బడింది. నిలబడి చూశాడు.

"నీవానిమ్మీ! ప్రెసిడెంట్ గారేమో ననుకున్నాను. పార్టీ యెంజాయ్ చేయకుండా యిటొచ్చావేం? "

"చానాబాగా యెంజాయ్ చేశాగాని, దయచేసి నన్నింట్లో దిగవిడుస్తారా? పిల్లాడేడుస్తూ వుండాలి.

శామ్ సెర్చ్‌లైట్ కిందుంచాడు. చేతులు గుడ్డకు పులి మాడు. టైమ్ చూసాడు.

అప్పుడేనా? ఇంకా పన్నెండుగాలేదు. కొత్తసంవత్స రాన్ని ఆహ్వానించవద్దూ? ఇగ్నిషన్ కీ లేదే? ఇప్పుడెళ్లి ప్రెసి డెండుగారి నడిగితే బావుండదు నువెళ్లి ఆటలూ బొమ్మలాటా చూడాలి.

నాకు రావండి. నాతో సమానులూ లేరు. అతని చేతుల వంకా, కారువంకా చూసి, మీరు డ్రైవరేకాక, మెకానిక్కు గూడా నా యెంత మర్యాదస్తులండీ? నేను వచ్చేప్పుడు కారులో రాలేదుగా యేదో పోడొక్కు చూసి, అందులో దూర్చి తీసి కెళ్లి యింటివద్ద వదిలేయలేరూ మీ ప్రతిభ తెలిసి కనీపం సైకిలన్నా, యివ్వరూ?

యెర్రని దీపాల వెలుగులో నిమ్మీ మొహం మరీయెర్రగా కనబడింది శామ్‌కి.

నువ్వట్లా యెవరికీ చెప్పకుండా వెళ్లిపోవటం మర్యాద గాదు. అన్నాడు.

మీటైమ్ వేస్టు చేసినట్టున్నానే, కారుబాగుచేసుకోండి. నిమ్మీ సెమలిలాగా పమిట యెగరేసుకుంటూ వెళ్లింది.

4

జనవరి వచ్చిన రెండుగంటలకు యింట్లో వున్నాడుశామ్ మరో గంటకి వడలిపోయిన గులాబీలాగా అయినిమ్మి వచ్చింది

ఇంత సేపెక్కడున్నావు? కారులో తెద్దామని నీకోసం క్లబ్బంతా వెతికితినే. అంటున్న శామ్ చేతికి దూరంగా వెళ్లింది నిమ్మి.

మగవాడబద్ధ మాడితే తడిక బెట్టినట్లుంటుందిట. ఇంటి కెళ్లచ్చునని విని గేటువేపు వెళ్లాను. మీ ఫ్రెండ్స్ రెండో ఆట సినిమా చూసి వస్తూ నన్ను చూశారు. ఆయన భార్య "మేము దింపుతాము రండి" అంటే ఆటోలో యెక్కబోతున్నాను. విమలా దేవి గద్దలాగ వచ్చి నన్ను లాక్కెళ్లింది, "తెలియని వాళ్ళతో

ఎట్లా వెళతావు? నేను మాటపడనూ? అని తనకు తెలిసిన వాళ్ళ కార్లో కూరింది. వాళ్లు నాకు తెలియదు. వాళ్ళ కారు దోవలో ట్రిబులిచ్చింది. వాళ్ళు వాళ్ళ ఫ్రెండ్స్ కార్లో వెళ్తూ నన్ను బీట్ పోలీసుకి అప్పగించారు, "ఇల్లు అదే చెప్తుంది" అన్నారు. వాడు సైకిలెక్కమంటాడని సరదా పడ్డాను కాని. బీట్ పోలీస్ నా సరదా తీర్చలేదు. నాతో నడుచుకుంటూ వచ్చాడు. వాకిట్లో వున్నాడు. పోయి థాంక్స్ చెప్పుకోండి." అని నవ్వింది.

నిమ్మి నవ్వుతున్నా శ్యామ్‌కి కొడుతుందేమోనని భయం వేసింది, యాంటీ హీరోయిన్‌లాగ కనబడింది. వాకిట్లో పోలీసుకు థాంక్స్ చెపుదామని వెళ్లాడు.

5

"పాడు పని చేసిన కొద్దీ పెరుగుతున్నది" శామ్ కిటికీ లోంచి చూశాడు. పొద్దూక వస్తున్నది. ఫైల్సూ రిజిష్టర్లూ సద్దేశాడు. బీరువా తాళం లాగి చూశాడు. గదికి తాళం పెట్టి మెట్ల వేపు వెళ్ళాడు. మెట్లు కప్పు దాటేస్తూ దిగాడు. అంగలేస్తూ మెయిన్ గేటు వేపు వెళ్ళాడు. గేటు దగ్గర ఘర్షణ పడుతున్నారు

వాచ్‌మెన్ హనుమంతు భుజం మీద చేయి పడగానే పక్కకి తప్పుకున్నాడు.

'గేటు తియ్యడట బాబూ! ఆడకూతురు చావుబతుకుల మీదున్నది.' కొంగుతో కళ్ళద్దుకుంటున్న మనిషి అన్నది.

శామ్ గేటు బార్లా తీశాడు. బండి లోపలికెళ్ళింది. శామ్ బండిలోకి చూశాడు. పక్కంతా రక్తమయం. అచేతనంగా స్త్రీ

వున్నది. 'ఆస్పత్రాలు కొచ్చా"మని యిద్దరు స్త్రీలు తలమీద రాస్తు వూరడిస్తున్నారు. ఇద్దరు పురుషులు బండి పట్టుకు నడుస్తున్నారు.

శామ్ గేటు మూశాడు.

"యెంతోయ్ బ్రదర్ మామూలు?"

నాదేముంది బాబూ పేదోడిని. పిల్లలు గలోడిని. పావలో, అర్థో యిస్తే కళ్ళకద్దుకోనా? పక్కా కావాలంటే దొరగార్నడగాల అని సెపుతుండగా మీరోచ్చేసినారు. ఇంగ అమ్మకు, అయ్యకు మీరే సెప్పుకోవాల. చేతికర్రతో నేలమీద పెచ్చులు లేవగొడుతూ హనుమంతు గొణిగాడు. చేతులో పడబోయే అర్థరూపాయి బిళ్ళకు శామే రాహువల్లే అడ్డుపడ్డాడని గుర్రుగా వుందతనికి. శామ్ మెరిసే రూపాయి బిళ్ళ యివ్వబోయాడు. వోనిద్దురూ బండి లోనకెల్లి పోయిండిగా? మద్దెన తవరెందు కియాల? అల్లు మీ బందుగులేటి? అందుకుని, జేబులోకి జారుస్తు నసిగాడు హనుమంతు.

పర్లేదు ఖాప్ మనంమనం ఒకటి. నువ్వు గేటుకాపలా. నేనాఫీసుకాపలా. నేనూ వళ్ళమ్ముకున్న కామ్రేడ్నే. యెదురుగా వున్న సోడా దుకాణం వాడిని కేకేశాడు శామ్.

యివన్నీ యెందుకండీయేలప్పుడు? హనుమంతు మొహమాటం అభినయించాడు.

మొహమాటపడకు కామ్రేడ్! చాలా రుచిగా వుంది హుషారొస్తుంది. తనమీద నమ్మకంతో మరో వీసం హెచ్చేందుకు శామ్ హనుమంతు చేత విల్స్ నేవీకట్, తగలేయించి. సిగరెట్ పెట్టే

ట

అగ్గిపెట్టి యిచ్చేశాడు. ఇద్దరూ చిన్న గేటు పక్కగా ఫెన్సుకివ తలగాపున్న గచ్చుగట్టు మీద కూచున్నారు. గట్టు కవతల వాస నలేని బిళ్ళ పూలచెట్లూ, క్రోటన్సూ.

శామ్ హనుమంతు వీపుమీద రాస్తు అడిగాడు.

ఊరికే బండి లోనికి పోనిస్తే, దొరగారిని చూడడానికి సీరియస్ కేసులు పూరికే పోవు ఔనా? దొరగారి బంగ్లా అందరికీ తెలియద్దూ?

సోడా పూర్తి చేయంగానే హనుమంతుకి వుషారొచ్చింది. సిగిరెట్ దమ్ము లాగుతుంటే గర్వం కలిగింది. అగ్గిపెట్టె జేబులో వదుల్తుంటే రూపాయి బిళ్ళ తాకింది

మీకు తెలియకనా నాచేత సెప్పిస్తుండారు. రోజులిలా మండిపోతావుంటే, బతుకెట్టా యీడ్చేదీ? నిన్న పావలా వస్తువివాళ రూపాయవుతా వున్నది, కిలో బియ్యం ఒక పూటకు సాలవు. అయినా ఆరు రూపాయలు దాటినాయిగా సామీ. మా యీడకూతుళ్ళకు తలకు నూనెలేదు. హనుమంతు పీలుస్తుంటే సిగిరెట్ శివుడి మూడో కన్నులాగా వెలిగింది.

బెడ్ కావాలన్నా, రూమ్ కావాలన్నా, దొరగార్నడగాలని సెప్పేందుకు యీ గేటుకాడ నిలబడినందుకు మరో వరక రాల్తుంది. శామ్ హనుమంతు ననుకరిస్తు అన్నాడు.

అంతీయరు బాబు. అన్ని కేసులు రావాలగందా. పెద్దోళ్లూ తెలిసినోళ్లూ గేటు కాడికి రారుగంధా. అంధులో ఇబ్బంది చెప్పుకున్నాడు హనుమంతు.

బలే బావుందోయ్ మండే రోజుల్లో, మవ్వా, నీ కుటుంబం సుఖ జీవనం చెయ్యాలంటే యెవరో వోళ్ళు చావుబతుకుల్లో వుండి యిక్కడ తారసపడాలి. శామ్ చూస్తుండగా డ్యూటీ మారే నర్సులు హంస నడకలతో వస్తున్నారు.

మా చెల్లెలు వస్తున్నది, మెటర్నిటీ వార్డులో బెడ్ కావాలోయ్. త్వరగా కావాలి చాల ఆదుర్దాగా కనిపించాడు శామ్.

అమ్మగారివా, అయ్యవారివా యెవరి కాళ్లు పట్టుకోవాలి హనుమంతు నమ్మనట్టు చూశాడు

అయ్యనీన్ని అ వచ్చేవారిని, మేట్రిమ్మనీ అడగాల నే సూసేది గేటు యవారమే, అడుగో సుంకన్న వస్తుండాడూ, అణ్ణడగండి మా గట్టోడు వుద్దోగంలో సేరి యాడాది కాలేదు, సెల్లికి నర్స్ ట్రైనింగ్‌లో సీటు తెచ్చినాడు, అక్కకి ఆయాఖని పిప్పించినాడు, పెయ్యి పెనక వేశాడు బాబూ! సెపుతున్నా! హనుమంతు ముంజేతితో మూతి అద్దుకుంటూ లేచాడు,

దొరగారితో నా చంగతసేరు?

శామ్ నవ్వి లేచాడు, నీకాభయక్కరలేదు, తల తీసినా, నా కడుపులో మాట బయటికి పోదు.

## 6

పొద్దున యెనిమిదిన్నరకి ఆనంద్‌ని నర్సరీ స్కూలుకి తయారు చేస్తున్నది నిమ్మి. శామ్ తలొంచుకుని పెన్నుతో కాగితంమీద బరకటం చూసింది.

"మీ అమ్మని రమ్మని రాస్తున్నారా?

ఊహుఁ. విందుకి హాజరు కాలేనని వ్రాస్తున్నాను."

"యెందుకని వెళ్లరు?"

"నువ్వు రానన్నావుగా?"

"మీరు వెళ్లచ్చన్నాగా."

నేనొక్కడిని వెళ్లటానికి భయం. మొన్నోసారి గూఢచారి ఆఫీసరుగారొకరు, నడిబజారులో నా జబ్బ పట్టుకుని నిలేసి, యేమిఁటి తమ్ముడూ, గొప్పవాళ్ళ భుజాలు రాసుకుంటూ తిరుగుతున్నావు, కొత్తకార్లో ముందుసీట్లో కనబడుతున్నావు? అని దరియాప్తు చేశాడు. నీతో కూడ నడిచి వెళ్తె నన్నెవరూ నిలేయరు. శామ్ వ్రాస్తూనే అన్నాడు.

కొడుక్కి బూట్లు యెక్కిస్తున్న నిమ్మీ నవ్వింది.

నమ్ముతానని అ కథ అల్లుతున్నారు, ముందు కాళ్ళకి బందాలేసి తీసికెళ్తారు.

అహఁహఁ నువ్వు ఐచ్ఛికంగా వస్తే నే వెళ్తాం.

అదుగో చూశారా, "వెళ్దాం" అంటున్నారు. నా కసలే భారంగా వున్నదండీ. నిమ్మీ తుమ్మింది. ముక్కుతో మాట్లాడిఁది ఓర చూపు చూసింది.

డ్రైవరు పెళ్లాం రాకపోతేనేంలెండి. కొడుకు రెక్క పట్టుకుని వెళ్ళిపోయింది.

అరెరే! చెప్పలేదేం. వట్టిమనిషివి గూడాగాదు.

పెన్ను వదిలేసి శామ్ ఆదుర్దాగా లేచాడు.

కొడుకు రెక్క వదిలి శామ్ రెక్క పట్టుకున్నది.

మీకు పుణ్యముంటుంది. మీ బాస్‌గార్ని మాత్రం తేకండి ఆయన బాడీగార్డుగూడా వస్తుంది.

ఒత్తైన క్రాఫులో వేలుదూర్చి గోక్కుంటూ నిలబడిపోయాడు శామ్. ఆనంద్‌ని స్కూల్‌బస్ యెక్కించింది.

పొద్దూక వస్తుంటే శామ్ వెలవెల బోయాడు. నిమ్మీ ఆనంద్‌కూ మాత్రం వండుకున్నది. వేలు ముడేసుక్కూచుని, ఆనంద్ నర్సరీ పద్యాలు అభినయిస్తుంటే చూస్తున్నది. శామ్ కుర్చీలో జారగిలబడి క్రైం నావెల్ చదువుతున్నాడు.

ఇంటిముందు కారాగింది. కాంతారావు గారు లోపలకొచ్చారు ఆనంద్‌ని యెత్తి యెగరేసి పట్టుకున్నారు.

ఆనంద్‌కి యెంత ధైర్యమున్నది. చాలామంది పిల్లలు యేడిచి తన్నుకుంటారుఅన్నాడు. కిందదింపి చాకలెట్లు పొట్లం యిచ్చాడు.

శామ్, నిమ్మీ నిలబడ్డారు. కుర్చీ జరిపి.

కూచోండి సార్! అన్నాడు శామ్.

యేమమ్మా నిర్మలా! పార్టీకి రానన్నావుట. నాకు ఫోన్ చేశాడు శామ్. పప్పించి వుండడా అనుకున్నాను. బాబుని తీసుకొని యేడింటికి కార్లో వచ్చేయండి. కూచుంటూ అన్నాడు.

ఆమెకి నలతగా వున్నది సార్. పర్వెంట్ రాలేదివాళ. సాయమున్నాను. శామ్ వినయంగా అన్నాడు.

నిర్మల వంకే చూస్తు అన్నాడాయన. అందుకే రమ్మనేది ఇవాళ మా వెడ్డింగ్ అనివర్సరీ. ఐటమ్‌లో నీ పాట ప్రోగ్రాము న్నది. తొమ్మిదింటికల్లా వచ్చేయవచ్చు. నలుగురిలో తిరిగితే నీ భారం సంగతి మరిచిపోతావు.

నిమ్మీ శామ్‌వంక చూసింది.

చాతనైతే తప్పించుకో. అన్నట్టు నవ్వుతున్నాడు శామ్.

నిమ్మీ దీపం వేసింది. దీపంతో పాటే గదిలో విమలాదేవి వెలిగింది. యేం నిమ్మీ! బాస్‌చేతా, మొగుడిచేతా బతిమాలించు కుంటున్నావా? నిన్ను నా కార్లో తీసుకెళ్లేందుకే వచ్చాను.

కాంతారావుగార్ని గదిమి ఊదరగొట్టి లేవగొట్టింది.

డి.ఐ.జీ., కలక్టరూ వచ్చి, మీ కోసం వెయిట్ చేస్తుంటే యిక్కడ బాతాఖానీ వేసుకున్నారా. జల్దీ యింట్లో వుండాలి.

నిమ్మీని నెట్టుకుంటూ వెళ్లింది.

యేవి నిమ్మీ నీ చీరలూ? మంచిదేదైనా వుందా?

## 7

డిన్నరు చాలా గొప్పగా వున్నది గదండీ. వందమంది పైనే వచ్చినట్టున్నారే? నిమ్మీ నేలమీద కూచుని తమలపాకులకు సున్నం రాస్తు అన్నది.

శామ్ శేషశాయి ఫోజులో వుండి అకుచిలకలం నుకుంటున్నాడు. నువ్వు పాట పాడుతుంటే ఆ పాడే కోకిల మిసెస్ శామ్ అని నా పక్కనున్న ఆఫీసరంటుంటే నా కెంతో గర్వం గలిగింది.

నాకంతా మాయగా తోచిందండీ. విమలా దేవిగారూ, అయినా అంత అప్యాయంగా చూశారంటే వింతే. అవిడ స్వభావానికది వడదుగా. వక్కపొడి నోట్లో వేసుకొన్నది.

వీది తలుపు బాదినచప్పుడు. నిమ్మీ లేవబోయింది. లేవ లేవు కూచో, నే చూసి వస్తాలే.

లోపలా, బయటా లైట్లువేసి తలుపుతీశాడు శామ్.

లోపలికి చొరవగా జొరబడుతున్న ఫురానా స్త్రీలను చూసి పక్కకు తప్పుకున్నాడు శామ్

వచ్చిన నలుగురు స్త్రీలూ కుర్చీల నిండా కూచున్నారు

శామ్: విందుకొచ్చిన రోజున, నిమ్మీ నా నక్లెస్ చూసి సరదాపడి అడిగితే యిచ్చాను సందడిలో అడిగి తీసుకోటం మరిస్తే యివ్వకుండా వచ్చేయటమే, రేపు హైదరాబాద్ పెళ్ళికి వెళ్తున్నాము, పనన్నీ వదలి యిటు వచ్చాం, వస్తువిస్తె త్వరగా పోవాలి కళ్ళు తిప్పుతూ పక్కవాళ్ళను చూస్తు విమలాదేవి అన్నది

పడగ్గది వాకిలినానుకుని నించునివున్న నిమ్మీ వంక శామ్ చూశాడు, నిమ్మీ తల అడ్డంగా తిప్పింది.

విమలాదేవి ముక్కు పుటాలు కదిలిస్తు మొహం యెర్రబడేసుకున్నది. మెరిసే వస్తువు చూసి నలుగురిలో పెట్టుకు తిరగాలనుకోవటంలో. మనసు పడటంలో తప్పేంలేదు తల అడ్డంగా తిప్పితే యేమనుకోవాలి, అని వురిమింది,

అర్థంగాని స్టంట్‌పిక్చర్ చూస్తున్నట్టుండిపోయింది నిమ్మీ సబ్ జడ్జీగారి భార్య కుసుమకుమారి అడిగింది,

నెక్లేసు పొళ్ళదా? పట్టిదా? యెంతుంటుందేంటి?

ఫైవ్ థౌజెండ్, విమలాదేవి చేతి వేళ్ళు చూపింది,

పెట్టెలు తనిఖీ చేద్దాం కమీషనర్ భార్య నాగరత్నమ్మ లేచింది,

రండి, రండి అనుమానం నివృత్తి చేసుకుంటే మంచిది స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ విశాలమ్మ లేచింది.

బెడ్ రూములో చేరి అద్దమున్న బీరువా తాళాలు తిప్పారు అన్నీ కెలికి కింద పడేశారు నిమ్మి తోలుపెట్టె ట్రంకుపెట్టె మూత లెత్తింది కిలకిలా నవ్వుతూ వాటిలోవి కిందబడేసారు నిద్రలేచిన ఆనంద్ బుగ్గలు పిండారు

విమలా మధ్యాహ్నం నీబీరువాలో ధర్మవరం చీర మధ్య చూసాను అదేనా నీ నక్లెస్ గుసగుసలాడింది నాగరత్నమ్మ

ష్! నోటిమీద వేలుంచుకున్నది విమలాదేవి శామ్ కిచెన్ లోకి దారితీసాడు గొళ్ళెం ఊడంచేసాడు యెక్కడికి? అన్నారు ఘరానా స్త్రీలు

పప్పుల డబ్బాలూ ఊరగాయల సీసాల్లోనూ చూడరా? లోపలికెళ్ళి లైటేశాడు.

కిచెన్లో యెలుక పిల్లలు ధడుసుకుని, కళ్ళు మూసుకుని మీదబడిపై. కుటుంబినులు కలకలారావం చేస్తు శామ్ మీద కోరి గారు. వీధిలోకొచ్చి పడ్డారు.

కారు స్టార్ట్ అయింది. విమలాదేవి తలబైటికిపెట్టి అరిచింది శామ్! క్రోకరీ రిటర్న్ చేయలేదు. క్లబ్ సెక్రటరీ ఫోన్ చేశాడు. రేపావని చూడాలి.

పొడు పొగ వదుల్తు కారు వెళ్ళిపోయింది. శామ్ చేతులు దులుపుకుంటూ మెట్లు యెక్కాడు.

"ఆడదై పుట్టాక, సిగ్గన్నది లేక పోయాక, వంటి మీద బట్టెందుకండీ?

లోపలికి వద యెవరైనా వింటారు. ఆ స్వభావానికీ, ఆ కాయలకీ ఆమాత్రం చీరలూ నగలూ అలంకరించకపోతే చూడ లేం. వాళ్లు వేరే దానికోసం వెతికారులే!

8

యన్సీసీ కెప్టెన్ భార్య ఉమాదేశికన్ నిర్మల క్లాస్‌మేట్. యన్సీసీ డేకి ఇన్విటేషన్ పంపింది. తీసికెళ్లటానికి వచ్చింది. నెలల పాపనీ, ఆనంద్‌నీ ముద్దుచేసింది.

శామ్ గార్ని గూడా రమ్మను నిమ్మీ. ముందు సీటులో చోటుంటుంది. అన్నది పాపనాడిస్తూ.

నిమ్మీ చిలిపిగానవ్వి, పాపనందుకుని, శామ్‌కి వినబడేట్టు అన్నది ట్రక్కులో వస్తార్లే.

ఉమ యేమిటన్నట్టు చూసి నవ్వింది.

ప్చ! యేంలేదు. అని వెనక్కు చూసింది.

తలుపేసుకోవాలి. వెళ్తున్నాం అన్నది.

బాండ్ వింటూ, నిమ్మీ తక్కినవారూ, స్టూడెంట్స్ అందించిన టిఫెన్ ప్లేట్సు అందుకున్నారు. స్టేట్ గెస్ట్‌హౌస్ చుట్టూ తిరుగుతూ పెద్ద హాలులో పక్కగా మార్చ్ చేస్తు అందమైన బాండు స్వరం వాయిస్తున్నారు బాండ్‌వాళ్ళు.

నేనట్లావెళ్ళి అందర్ని పలకరించి వస్తా. ఉమ వెళ్ళి పోయింది.

ఆ గదిలో పిల్లలూ స్టూడెంట్సూ వున్నారు. నవారు కుర్చీలలో కూచుని తీపి తింటున్నారు. కిటికీలకి చువ్వలులేవు. సన్నని రంగు తెరలున్నాయి.

శామ్! ప్రెసిడెంటుగారు రాలేదే. ఆయనకు కారందిందో లేదో. నీకు వాళ్ళిళ్లు తెలుసు. తాళాలివిగో నా కారులో వెళ్ళి జల్దీ తేవాలి. నా మిసెస్ బల్లమీద వాచీ మరిచి వచ్చిందిట. చప్పున అదిగూడా అందుకుని తే.

బాండు స్వరం సన్నగిల్లినప్పుడు బాస్ గొంతు వినబడిం ది నిమ్మికి. కిటికీ వేపు చూసింది.

అప్పుడే యీయన రావటం, పనిబడటం గూడానా. ఇక్క డా బాస్‌కి వెరవాల్సిందేనా! అనుకున్నది.

బాండ్ కాసేపు ఆపి, వాళ్లూ ప్లేట్లందుకున్నారు.

మన మెచ్చిన వస్తీ చోటుకి ఇదెట్లా వస్తుంది? నీ తోనే వచ్చిందా?

గొప్ప ఆఫీసరుగారి భార్యగదా. కెప్టెన్‌గారే తెచ్చారేమో. విమలాదేవి నవ్వటం వినబడింది.

దాన్నెవరూ ఇన్వైట్ చేయక్కర్లా. అదే వస్తుంది.

ఈ నక్లేస్ కోసమేనా వాళ్ళిల్లు గాలించావు?

ఇచ్చిన మాట నిజమే. దానిక్కాదిచ్చింది డాక్టర్ రమా దేవికిచ్చాను. అది అటువంటిది చేయించు కుంటానని అడిగింది మరిచిపోయి వాళ్లింటిలో వెతికాను.

అంతా నవ్వారు.

నెక్లేస్ కోసంగాదు వెదికింది శామ్ మీద చాలా పిటీషన్లు వస్తుంటే, నా హజ్‌బెండ్ అవన్నీ నొక్కిపుంచారు. యెపాటిదా నని మెరుపుదాడి చేసాను. యెక్కడా ఖరీదైన వస్తువే కంటబడ లేదు. అహ్హహ్హా.

నిమ్మికి ఆ కిటికీ పక్కగానే వాళ్లున్నారని తెలిసి వింటూ కూచున్నది.

ఇంట్లో స్టీలు గిన్నైనా లేదు గదా! చేయిగ్రీజ్ అయివుం టే కొనుక్కొని వుండరూ.

కొంతమంది గిన్నెలూ బొచ్చెలూ కొనుక్కొని సామాను పెంచుకోరు. ఇల్లు ఇరుకు చేసుకోరు, యెంతమంచి చీర గట్టిందో చూశావా! ఆ చీర వేయిపైనే వుంటుంది.

కన్నవారు మంచి పొజిషన్‌లో వున్నారేమో.

నేనవన్నీ యంక్వయిరీ చేశాను. పొజిషన్ లేదు. ఆఫీసర్ల యిళ్లల్లో తిరుగుతూ వుంటుంది. యెవడో కొనిబెట్టి వుంటాడు.

మళ్లా బాండు వాయిద్యం అందుకున్నది.

నిమ్మీ! యంటర్‌టెయిన్‌మెంట్ మొదలౌతున్నది. చోటుం డదు. పోదాంరా! ఉమా, ఆనంద్ చేయిఅందుతున్నది. ఇద్దరూ మెట్లు దిగుతున్నారు.

రెండోదెవరే. దీనికెట్లా తెలుపదీ?

అది కెప్టెన్ పెళ్లాం.

మనం అన్నది విన్నదేమో. నవ్వుతున్నారిద్దరూ.

అది నన్నేం చేయగలదూ. క్లర్క్ పెళ్లామేగా.

వినోద కార్యక్రమం జరుగుతున్నది. యుద్ధం యెలా జ రిదేదీ పెద్ద స్థలంలో చూపిస్తున్నారు. అట్టల మీద సీనరీస్ చూ స్తున్నాడు శామ్. సి.ఐ.డి. అమలాచలంగారు శామ్ భుజంమీద చెయ్యేశాడు. శామ్ తల తిప్పి చూశాడు.

నాతో రా! పనున్నది.

గెస్ట్‌హౌస్ వెనకాల సరికొత్త కారున్నది.

వేల రూపాయలు పోసి కొన్నానోయ్ దీన్ని. యెక్కడో చెడింది. మెకానిక్‌ని పట్టుకొస్తే తెల్లమొహం వేశాడు. సమయానికి మీ బాస్ కనబడి.

మా శామ్ కివన్నీ కొట్టిన పిండి. వాడిని పట్టుకో అన్నాడోయ్. కొంచెం చూడు అన్నాడు.

సిగరెట్ ముట్టించి శామ్ వేపే చూస్తున్నాడు. శామ్ చక్రం బట్టాడు. కొద్ది దూరంపోయి ఆగిపోయింది. బ్రేక్‌లూ, వైర్లూ చూశాడు. గేర్లు మార్చాడు. శామ్ బానెట్ చూస్తున్నాడు. ఆయన ముందు సీట్లో కూచున్నాడు. శామ్‌వచ్చి చక్రం ముందు కూచుని స్టార్ట్ చేశాడు. వాసన బట్టేశాడు.

సడన్ బ్రేక్ వేసి డ్రైవ్ చేస్తున్నాం సార్.

బ్రేక్ తీశాడాయన. కారు దూసుకు పోయింది యెటు పోవాల్సింది చెపుతూ తన యింటి ముందాపించాడు

ఆకర్షవంతంగా, ఆధునాతంగా వున్న హాలులో శామ్‌ని కూచోబెట్టి అమలాచలం గారు లోపలికెళ్లారు మళ్లా వచ్చాడు సిగరెట్ టిన్, లైటరూ ముందుంచి, తీసుకో మన్నాడు తాను సోఫాలో సుఖాసీనుడైనాడు.

కార్ల సంగతి బాగా తెలుసునే ఇంతకు ముందెక్కడ పని చేశావ్ అనడిగాడు సిగరెట్ వెలిగిస్తు

వర్క్ షాపుల్లోనండీ పుస్తకాలూ చదివాను

ఇంత తెలివిగల వాడివి క్లర్క్ పని చేయడం బాగాలేదు మీ వాళ్ళలో యెవరూ పెద్ద ఉద్యోగాల్లో లేరూ?

నాదే పెద్ద ఉద్యోగమండి ఓఅన్న బట్టల షాపులో సేల్సు మాన్ తమ్ముడు సినిమా హాలులో టిక్కెట్లిమ్ముతాడు. మా బావ గారు గ్రామ మునసబు

బొరజాపి వున్న బూటుకాళాడిస్తు ముక్కులోంచి పొగ వదులుతూ చిటికేసి సిగరెట్ దులిపాడాయన

తల్లివేపుగానీ, తండ్రివేపుగానీ పొలిటీషియన్స్ లేరూ?

మాకూ పాలిటిక్స్‌కి పొంతనలేదు మ కుక్కకు సూటిగా పో తాం మనీ లేదు యెలా గెలూస్తాం సార్

గుమ్మడి కాయల దొంగెవరు అంటే భుజాలు తడుముకుంటున్నావే, యంత్రాలు తెలిసినవాడికి తంత్రాలు తెలసి వుండాలి మీ బాస్ ని తల దువ్వుతున్నా డెందుకూ? సిగరెట్ పొగలోంచి చూశాడు శామ్‌ని.

కారులోగాదు ట్రిబులిచ్చింది. చలంగారి తల్లోనే అని గ్రహించాడు శామ్.

దువ్వుతున్నారా? దేనితో? నాది మట్టిబుర్ర.

నీకూ తెలుసు, నాకూ తెలుసులే. కొత్తకారు నీకెందుకిస్తున్నాడంటావు యెక్కడికెళ్ళినా నిన్నూ యెందుకు తెస్తాడూ?

సారీసార్ నేనాయన వెంట రాలేదు కెప్టెన్‌గారి భార్య మా అవిడను యిన్‌వైట్ చేసింది, మా అవిడకు నేనుతోడు.

ఓ! ఐ సీ, నువ్వు లేనిదే రోజు గడవదంటాడేం మీ బాస్‌కి తలలో నాల్కలాగా మెలగుతావుట. వెనక్కువాలి చేతులు తలకిందుంచుకున్నాడాఫీసరు.

అట్లా అంటూవుంటే చెప్పిన పనల్లా చేస్తానని అంటారు. ఆఫీసరు జాలిగాచూసాడు. "వాడసాద్యుడు తలలు మార్చగలడు గుండె మార్పిడీ వచ్చు."

నాది ఒరిజనల్ థింకింగండీ. గుండెలు తీసిన బంటుని.

వీడికి బుర్ర వుస్చట్టున్నదే అనుకున్నాడాఫీసరు.

మీ బాస్ సంగతి నీకేం దెలుసూ. నువ్వొచ్చి మూడేళ్ళ న్నా గాలేదు. నిన్ను నెత్తిన బెట్టుకున్నట్టె కనిపిస్తున్నాడు, గభి క్కిన కిందపడేస్తాడు. నవ్వుతున్నాడు,

నన్నా? నా అధికారా? తన నెత్తినా? ఒథ్థిదిసార్!

నిజం చెప్పితే నమ్మరేమో! డైౖవరూ, అయా, అమ్మగా రివన్ను, ఆఫీస్ పని సరేసరి తప్పదు, అవసరమోస్తే సర్వర్ని గూడానండి. మా బాస్కి గొడ్లు లేవుగానీ, వుంటే గొడ్లకాౖపలా కాసేవాడినండి. అభినయించాడు శామ్,

అమలాచలంగారు నవ్వారు తలూపారు.

యేదన్నా పీకల మీదికి రాగానే, నీ మీదకి నెట్టేసి నిన్నె రగనంటాడు. తమ్ముడిలాంటి వాడివని హెచ్చరిస్తున్నాను.

చాలా థాంక్స్ సార్! తమ్ముడి కుమిస్ట్రి తెలిసిందగదా.

తమ్ముడి మీదికెవరూ యేమి నెట్టలేరు.

సొంతం విను ౖబదర్! వాడంత తేలిగ్గా నిన్నొదలడు. వెనకోసారి వోనర్స్ తల దువ్వాడు. తన యింటి కోడలన్నాడు. పిల్లలకదే చెప్పాలి వారు వినాలి అన్నాడు. వాడు ౖపోద్భల మివ్వగా న్యాయాదారన్ని మార్చేసింది. కేసు నాదాకా వచ్చింది. అదే సాక్ష్యమివ్వాలి గభిక్కిన జుట్టువదిలి కాళ్లపట్టుకుని. సాక్ష్య మివ్వనివ్వలేదు నవ్వుతున్నాడాఫీపరు.

మీరూ జీడిగింజే గదండీ. వదలరు.

చెప్తున్నదే అదీ. వాడరాని ఇంజక్షన్ ఔటాఫ్ డేట్‌ది వాడింది. నాకే అందిందది.తప్పించుకోలేక తన్నుకుంటూ వాడొచ్చి రక్షిస్తాడని వేయి కళ్ళతో చూసింది. తాను కాష్మీర్ వెళ్ళాననీ, ఔటాఫ్ స్టేషననీ ఋజువు చేసాడు.

"నన్ను కనిపెట్టి వుండేందుకు మీరున్నారుగా."

అమలాచలంగారు సిగరెట్ పళ్ళ సందునుంచి వెలిగించి వెల్తురు మీదుగా శామ్‌ని చూశాడు. నవ్వుతున్నాయి కళ్ళు.

"మేమిద్దరం హైడ్ అండ్ సీక్ ఆడుతూ వుంటాం. 'చాతనైతే నన్ను పట్టుకో అన్నట్టు చూస్తూ నవ్వుతాడు. పార్టీల్లో కలుసుకుంటూ వుంటాము. అప్పుడే ముచ్చెం మూడుసార్లు వేయి జారిపోయాడు." హాయిగా కాళ్ళాడిస్తూ కంటిన్యూ చేశాడు.

"సహధర్మచారిణేమీ తక్కువ తినలేదు. సమవుజ్జీ. సహధర్మం నిజంగా ఆచరిస్తుంది."

"కావాల్సిందదే గదండీ" పెద్ద మనిషిలాగా అన్నాడు.

"అదే అదే ఇంపైన గ్రిప్పింగ్ స్టోరీ విను. నా మేనల్లుడి కొడుకు నీ వంటి వాడే. ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్‌లో జాబ్. బకాయి డబ్బు చెల్లించాలని రూల్సు చూపించి, డిస్ కనెక్ట్ చేయమన్నారని హడలగొట్టి మూడు నెలల డబ్బు సహధర్మచారిణి చేత కక్కించాడు. 'నీకు మాతో పని బడదా? అని కళ్ళెర్రజేసిందట డబ్బు ఆఫీసుకి చెల్లించి డ్యూటీ నెరవేర్చాననుకున్నాడా అమాయకుడు. రోజులు దొర్లాయి. పెళ్ళానికి కానుపు కష్టమై హాస్పట

ల్లో అడ్మిట్ చేయాల్సి వచ్చి తీసికెళ్ళాడు. వాడోనాడు వసూలు చేసిందంతా కంటబడేదాకా వరండాలోనైనా జానెడు చోటు లేదని వంపేయబోయింది.

ఇది మీ స్వంత నర్సింగ్‌హోమా? గవర్నమెంటుది గదూ అని నిలేశాడా ఫూల్.

నీ తాత్తో చెప్పుకో పోయి అని కసిరింది.

వాడు సరీగ్గా నాతో చెప్పుకున్నాడు.

అమలాచలం గారు నవ్వుతూ లేచి లైటు వేశాడు.

నీ మిసెస్‌ని గూడా ముద్దు జేస్తున్నదే. యెక్కడికెళ్ళినా వెంట దెచ్చుకుంటున్నది.

శామ్ నవ్వుతూ అన్నాడు. నలుగురు చెప్పుకుంటుంటే విని నమ్ముతున్నారు సార్. వారిద్దరి మధ్యా పచ్చగడ్డి వేస్తే భగ్గు మంటున్నది సార్. శామ్ ఆలోచిస్తున్నాడు.

యీ సోడికి అంతమెక్కడో! యెందుకు గాలం వేసి పట్టి తెచ్చాడో నన్ను. ఈ బంధిఖానాలోంచి విడుదలెప్పుడో.

పొద్దూకింది. వంట చేస్తున్నారు గాబోలు. మంచి వాసన వస్తున్నది. దేవునికి ఊదొత్తులు వెలిగించారు.

అపర విశ్వామిత్రుని కింద పనిచేస్తున్నావోయ్ బ్రదర్. నిజాయితీకి పేరుబడుతున్నావ్. ఈ చేతులతో అని వుక్కు కడ్డీలంటి చేతులు జూపాడు. నిన్ను బంధించాల్సి వస్తె బాధపడతాను. నీమీద నిఘా వున్నది.

చేతులతో క్రాపు రాచుకుని నిలబడ్డాడు శామ్.

ధన్యుణ్ణి. థాంక్స్ సార్. ఈ తమ్ముడింట్లో దొంగలుబడే

ఆస్కారం లేదు. నన్నెవరు కిడ్నాప్ చేయు వీలులేదు. వెళ్ళిరానా? దణ్ణం బెట్టాడు.

ఆఫీసరు తలూపి వాకిలిదాకా సాగనంపాడు.

## 9

మొదటి బర్త్ డేకి వసంత పక్కన పైైజులు గుట్టలువడినై బుగ్గలు కందేవాకా ముద్దులు గురిసినై.

వసంత అదృష్టవంతురాలౌతుంది నిర్మలా. అత్త అత్త అని అందరి చేతుల్లోకి దూకుతున్నది. కొత్తలేదు. అత్తా అంటే అదృష్టవంతురాలు తాత అంటే ధనవంతురాలు అవుతారని సామెత. పేరంటాళ్ళు పాటలు పాడారు. వారి వంటి పరిమళం, పూలవాసనలు, అగరొత్తుల వాసనలు గదిని నింపేస్తున్నాయి. నీరెండ మరెంత బావున్నది.

నిమ్మి పన్నీరు చల్లింది. పిల్లలకి చాక్లెట్లు పంచింది. తీపి, తాంబూలం, పండూ కలిసివున్న పాకెట్లు పెద్దవాళ్ళకు పంచింది.

హాలో! నిమ్మీ! విమలాదేవి యెంతో ప్రేమగా తీయగా పిలుస్తూ వచ్చి నిమ్మి బుజాలమీద చేతులేసింది.

హైదరాబాదు రమ్మని రాస్తె రాలేదేం? అప్పుడే నన్ను మరిచావా? సాలార్ జంగ్ మ్యూజియం, హుసేన్ సాగర్, లాండ్ స్కేప్స్, యెంత చూడతగ్గవి?

వెళ్ళిపోతున్న వారిని సాగనంప బోతూ నిమ్మి అన్నది. మరిచిపోలేదు జంటనగరాలలో నన్ను గుర్తు పట్టవచ్చారా? అని రాలేదు. చేతులు తీసేసి అన్నది.

పెద్ద విట్టులిన్నట్టు విమలాదేవి రానినవ్వు నవ్వింది. జాజుల దండ జారితే సరిజేసుకుంటూ, డ్రైవరు తెచ్చిచ్చిన పెద్దబొమ్మ వసంతకిచ్చింది.

హాపీ బర్త్ డే అక్షింతలు చల్లి ముద్దు పెట్టింది.

కలవరపడుతూ, నిమ్మీ! శామ్ యింట్లో వున్నాడా? టైము లేదు. చూసి పోవాలి. స్వతంత్రంగా లోపలికెళ్ళింది.

అంతా వెళ్లారు. పొద్దూకింది. నిమ్మి వసంత నెత్తుకు నిలబడింది. వీధి దీపం దగ్గరే. వెలిగింది.

ఇదుగో మీ హాండ్‌బాగ్ మరచి వెళ్ళిపోతున్నారు. శామ్ మెట్లు దిగి సంచీ అందించాడు. విమలాదేవి క్లిప్ నొక్కి చూసింది. మొహం వెలవెల బోయింది,

నిమ్మి కోసమని కొని తెచ్చా నీ బాగ్. నచ్చలేదా? చేతి సంచీ కార్లోకి విసిరేసింది.

ఇంకన్నా మంచిది తెస్తా నిమ్మీ కారు పంపుతా మీరంతా దసరాకి రండి. వస్తా శామ్. కారు కదిలి పోయింది.

చేతులు వెనక పెట్టుకొచ్చిన శామ్‌ని. నిమ్మి నిలేసింది.

మీ బాస్ భార్యామణికి మీరుగాని ఆహ్వానం పంపారా! వెటకారంగా అన్నది.

రామ! రామ! మీ ఇద్దరి సయోధ్య తెలియనివాడినా? తన మీదికి దూకుతున్న వసంతనందుకున్నాడు.

మీ మొహం సంతోషంతో వెలిగిపోతుంటే అడిగాను.

నిజంగానే బాగ్ మరిచిందా? నీకని తెస్తే నీకే ఎందుకు ప్రెజెంట్ చెయ్యలేదు. అని నవ్వు వచ్చింది.

మీరన్నా వుంచుకోక వాపస్ చేసేసారేం.

అది ఆడవాళ్ళ హాండ్‌బాగ్.

యేమున్నదందులో, తీసి చూశారా?

ఇంట్లోకి పద ముందు. వీధిలోనే సంవాదమా?

ఇంట్లొకెళ్ళి వసంతని దింపాడు శామ్. ఆనంద్ చెల్లాయికి కేకుముక్కవున్న పళ్ళెం యిచ్చాడు.

చెప్పరూ? యేమీ లేదా?

వంద రూపాయల నోట్లున్నాయి. నీకిద్దామని తెచ్చింది. యిస్తే సరిపోయేది. పాపం యేదన్నా చేయించుకునే దానివి. సానుభూతి చూపాడు.

చిత్రం! నే చేయించుకున్నా, పోలీసుల్ని తెచ్చి అంత డబ్బెక్కడిది అని యంక్వయిరీ చేయించరూ మీరు. చెప్పుతూ బుగ్గలు పొడిచింది.

9

ఇంకో వారమెట్లా గడుస్తుంది? అన్నీ అయిపోయాయే. చుట్టాలు-కట్టెలు అన్నారందుకే. మొహం చిట్లించి కాలెండరు కాగితం చింపబోయింది నిమ్మి.

అప్పుడే చింపకు, కాగితం చింపితే ఫష్టు వస్తుందా? శామ్ వారించాడు అతని చెయ్యి చెట్టసింది.

ఫష్టురాదు అప్పుల వాళ్లొస్తారు, యెంతమందిని ఆపగలను కూరలవాడూ, వీధిలోకి చూసింది, అడుగో వస్తున్నాడు. మీరే ఉద్దండి, నిమ్మి లోపలికి పరిగెత్తితే శామ్ వీధిలో కెల్లాడు.

అమలాచలం గారు లాఠి పూషతూ, శోవలికొచ్చారు, ఆనంద్ కోసం శామ్ కటినపేకమేడ గోడనానుకొని కంట పడింది దానిలో లాఠీ దూర్చి నేలకూల్చారు, ఆసీనుడైనాడు. పేకచేతులో కొచ్చింది, పొడి ముక్కలు కింద పడేశాడు.

అప్పుల వాడనుకుని, యింట్లోకి వరుగుతీసింది నీ మిసెస్, ఒక ఆట అడదామా శామ్! వేలంపాట వచ్చా? ముందున్న బల్ల మీద ముక్కలు పంచుతున్నాడు.

దేనికొచ్చి వుంటాడా అని ఆలోచిస్తు శామ్ యెదురు కుర్చీ లో కూచున్నాడు.

ముక్కలు తీసుకో. అటబాగా కలిసిందా. పాడు.

నాకు పాటే రాదండీ. మీరు పాడి చూపించండి. శామ్ తన వేపు ముక్కలందుకుని పేర్చుకున్నాడు.

సిగ్గు పడతావేం తమ్ముడూ. తురుపు ముక్కలు చూసు కుని రెండొందలతో మొదలెట్టు. దిగుడు నీదే.

శామ్ పాడనూ లేదు, దిగనూ లేదు. ముక్కలుంచేశాడు. అమలాచలంగారు అన్నీ కలిపి షఫుల్ చేసి బల్లమీద పేషన్స్ వేశారు.

నన్ను చూసి బెదిరిపోయి పాడటం లేదల్లే వున్నది. ఔద రకు. నీ యిష్టమొచ్చినంత పాడుకో. యెంతవరకొచ్చింది. అయిదు వేలవరకూ వెళ్లిందా? అక్కడాపేయమని మీబాస్ మధ్య వర్తికి నేర్పి పంపుతాడు.

యే బాసండి? వెర్రివాడల్లే చూశాడు శామ్.

కాళ్ళకాడి బేరం కాశీ బోయినా రాదు. తెలివి తక్కువగా తిరగ్గొట్టావేం. అప్పుల్జేసినట్టున్నావు? ఒక పెళ్లాం ఇద్దరు చిన్న పిల్లలేగా. అప్పులెందుకయినై.

ఆరోగ్యం తక్కువై, చుట్టాలెక్కువైతే అప్పుజేయక తప్పు లేదండి

చలంగారు ధూమపానం చేస్తూ, పేషన్సు ఆడుతున్నాడు

పాత బాస్ నేర్పుగా బదిలీ చేయించుకుని, తప్పించుకు న్నాననుకొన్నాడు. కొత్త బాస్ మాతో చేతులు కలిపాడు. ఆయనకి మా ముఠా అంటేనే హడల్. టెర్రరిస్టో్, నక్సలో్, ఖాకీ గుడ్డలలో తిరుగు తున్నారను కుంటాడు పూర్ ఫెలో. హను మంతుని హేండోవర్ చేశాడు. వాడు పోలీస్ ఆతిధ్యం చూసి యే డుస్తు కొంత చెప్పేశాడు.

యేం చెప్పాడండీ? శామ్ ఆట చూస్తున్నాడు.

సుంకన్న అల్సె సంతోషి విదేశీ సరుకూ, సెకండ్ హేంట్ వాచీ ప్రెజెంట్సుగా తీసుకుని గట్టి సాక్ష్యం యెవరెవరిస్తారో పేర్లు చెప్పేశాడు.

వంట పూర్తి అయిందన్నట్టు తిరగమూత వాసన వస్తుంది. నిమ్మి తలుపు వోరగా తీసింది.

భోజనానికుంటాడా? అని అభినయించింది.
శామ్ తల అడ్డంగా తిప్పాడు.

కాఫీ కావాలా? మళ్లా అభినయం.
శామ్ చేయి తిప్పేశాడు. "వద్దు" అని అర్ధం.

తలుపు మూసింది. పేషన్సు బాగా వచ్చేసింది, రెండు చేతులా ముక్కలు తీసేశాడు చలంగారు.

చూశావా శామ్! ముఖ్యమైన ముక్క కదిలిరాగానే ఆ టంతా వచ్చేసింది. ఈ ఆట వస్తే నేను గెలుస్తాను. ఓడిపోతే మీ పాతబాస్ గెలుస్తాడని పందెంవేసి ఆడాను. ఈమాటు గెలుపు నాదే. అని లేచాడాయన. శామ్ లేచాడు. అసలు కేసు వివరా లేమిటండీ?

అంతగా నటించకు. కేసంతా నీదాకా వచ్చింది. మెరిసే దంతా బంగారంగాదు. వాడి అర్ధాంగి తక్కువ చదవలేదు. మరో రెండాకులెక్కువ్వే చదివిందని వార్నింగిచ్చాను నీకు. ప్రోద్బ లం ఆమెదే. నిన్ను మర్డర్ కేసులో దూర్చి తాము తప్పించు కోవాలని ట్రై చేస్తున్నారు.

పాంట్ జేబులో చేతులుంచుకుని, బూట్లుమీద నిటారుగా నిలబడ్డ, స్ఫురద్రూపిని, గట్టిపట్టుదలగలవాడిని చూశాడు శామ్.

మంచిపేరు పోగొట్టుకోకు. అందరికళ్లూ నీమీదే వున్నాయి. కాంతారావు తప్పించుకునే వీలులేకుండా దిగ్బంధం చేశాం. ఒకే వక కాగితం, నీ ఆఫీసులో రిజిష్టర్లో వున్నది. అది ఇన్సూరెన్సు వాళ్లకి అందిందంటే కాంతారావు పని అయి పోయింది. ఎల్లైసీ వాళ్లే మొదలెట్టి మాకందించారు కేసు. ఆ సరిఫికెట్ కాంతారావు కందిందంటే నీద్వారా అందిందని తెలిందంటే వాడి వురి నీమెడ కు పడుతుంది. వస్తా శామ్. అని భుజంమీద చెయ్యేశాడు. లక్షల ఆస్తి కోసం అని శామ్ కళ్ళలోకి చూశాడు. ఔరంగజేబ్ గద్దీ యె క్కాలని యేంచేశాడో నీకు తెలుసుగా. తెలియదంటావా? అంటూ నే పెద్ద పెద్ద అంగలేస్తూ వెళ్లాడు అమలాచలం.

కథా నిలయం
5232
శ్రీకాకుళం



10

శామ్ పెద్దగానిట్టూరుస్తూ పక్కమీద వెల్లికిలా పడుకున్నాడు తలపట్టు కున్నాడు. బాగా అలసట కనిపిస్తున్నది మొహాన. సీలింగ్ వంక చూసి కళ్లు మూసుకున్నాడు. నుదురు వేడెక్కింది కిటికీ వేపు వత్తిగిలి పడుకున్నాడు.

నిమ్మి వచ్చింది. పిల్లల్ని పడుకోబెట్టి దుప్పటి సర్దింది. ఇస్త్రీ గుడ్డలు బీరువాలో సర్దింది. బార్‌లైటు ఆఫ్ చేసి టేబుల్ లైటు వేసుకున్నది.

యెవరండీ ట్రంకాల్ చేశారూ. మీనాన్నగారా? మీఅమ్మ కెట్లా వున్నదిట. నిద్రా! నటనా! అన్నది

అబ్బ! రాత్రీ, పగలూ ప్రశ్నలూ, జవాబులతో ప్రాణం విసిగి పోతున్నది. కంటికి కునుకులేదు.

నిమ్మి అడగలేదు. పక్కమీద జేరి దిండు లాక్కుని డిటెక్టివ్ చదవసాగింది.

శామ్ తల తిప్పి చూశాడు. ఇంకా యేం చదువుతావూ! పొద్దూకులూ పనిజేసి అలిసిపోయావు. లైటార్పి నిద్రబో.

యెంత దయగలిగిందీ ఒక వుద్యోగిని ఫాక్సు, జెరాక్సు చూడడమేనా నా పని? నా మొహానికింకేం లేదా? అన్నదిట. అలా తిండీ, నిద్రా అంతేనా!

ఇంకా యేం కావాలీ?

వినోదం. మీకు మాటాడటానికే తీరిక లేకపోయిందీ మధ్య ఆఫీసరైనారేమో అనుకున్నాను. అంతమంది మీ కోపం వస్తున్నారేం?

'సంతోషించాం తెలివికి. అంత వినోదమున్నదా ఆ పత్రికలో.'

కుతూహలం, ఉద్రేకం, ఆశ్చర్యం కలిగి ప్రపంచంలో యిటువంటి మనిషి వుంటాడా అనిపించేట్టున్నది కథ. చెప్పనా పోనీ అటు తిరిగి వుండే వినండి. ఒక దురాశాపరుడు భీమాచేసి భార్యను కిరోసిన్ పోసి చంపి, యిల్లు తగులబెట్టించి, ప్రమాదం లో పోయిందని డాక్టర్ సర్టిఫీకెట్‌తో బుజువు చేశాడు. పెళ్లాం పేర చేసిన భీమా డబ్బు చేతికందింది. ఆశకంతెక్కడ? అలా మరోసారీ చేయగలిగాడు. మూడోసారి పట్టుబడ్డాడు. యెంత వచ్చి వుంటుందండీ?

శామ్ నిండా ముసుగుదన్ని జవాబిచ్చాడు.

"రెండుసార్లు, రెండు యాభై వేలతో లక్షా చేతికందుతుంది మేడ లేవదీయొచ్చు."

"పాపం గదండీ జబ్బుగా వున్నవాళ్ళను ఏరి పెళ్ళి చేసు కూన్నాడట. పోతుందిగా అన్నాడుట. డాక్టరెట్లా సాయపడతాడు

'ఫిఫ్టీ, ఫిఫ్టీ అంటే ఒప్పుకుంటాడు. సర్టిఫై చేస్తాడు. క్విక్ బక్ లాంగదీస్తుంది.

నిమ్మీ మల్లా పుస్తకం తెరిచింది.

అపరేషన్ చాలా అవసరమని, చేయించకపోతే ప్రాణహాని అని నమ్మ బలికించి, అపరేషన్ సవ్యంగా జరిగిందని. బుజు వుచేసి, హామొరేజ్‌వల్ల పోయాడని సర్టిఫై చేయించి, తమ్ముడు పోతే, అన్న నూరెకరాలకి మేడకి వారసుడైనాడు. చిత్రం! ఇందులోను డాక్టరున్నాడే?"

శామ్‌ముసుగులోనే గురక పెడుతున్నాడు.

తారాపథం లోకెగసిన స్త్రీని పెళ్లాడి, ఆమె తనను కేర్ చెయ్యడం లేదని, ఇనుపచువ్వ తాకి కమిలి రక్తమొస్తే సెప్టిక్ అవుతుందని యింజెక్షన్ తీసుకోవాలనీ చెప్పాడు భర్త. ఔటాఫ్ డేట్ ఇంజక్షన్ యిప్పించటం వల్ల నాలుగ్గంటలలో భార్య అనే తార రాలిపోయింది. నర్సును, భర్తను అరెస్టు చేశారు. డిటెక్టివ్ యుగంధర్ కేసు పరిశీలిస్తున్నాడు.

శామ్ ముసుగుదీసి పత్రిక లాక్కుని కిటికీలోంచి, గిరాటేసి వచ్చి పడుకున్నాడు.

నిమ్మి నవ్వింది. అతనికి చిరాకెందుకో తెలియదు. పరుపు కిందినించి పుస్తకం తీసింది. క్రైమ్‌లైట్. శామ్ చూశాడు. పుస్తకం లాక్కుని కింద బడేసి లైటాఫ్‌చేశాడు.

అర్ధరాత్రి అటువంటివి ఆడపిల్లలు చదవరాదు. అని గట్టిగా హత్తుకున్నాడు.

నిద్ర కొరిగే సమయంలో, తలుపుతడుతున్నట్టు మంద్రంగా శబ్దం.

దొంగలేమో తీయొద్దు చింపుతారు. నిమ్మి శామ్‌ని కదలకుండా పట్టుకున్నది.

శామ్

చాలా పరిచితమైన గొంతు.

నిమ్మిని వదిలించుకొని శామ్ లేచాడు. లోపల లైటువేసి తలుపు తీశాడు. లోపలికొచ్చి అసీనులైన వారిద్దర్ని చూసి, గడియ బడిన తలుపు చూసి నిలబడిపోయాడు.

ముగ్గురూ మార్చి మార్చి చూసుకున్నారు.

శామ్! ఇందుకేనా మేమే మిచ్చినా తిప్పేసే వాడివి. యెంత పెద్ద మనుషులను పంపాము. నిన్ను తమ్ముడిచి చూసుకున్నట్టు చూచాము. దగా చేశావు.

ఇంత మూర్ఖుడివనుకోలేదు. నా శత్రువులతో చేతులు కలుపుతావా? రహస్యాలందిస్తావా?

వెరీ సారీసార్! ప్లాష్ బల్బులూ, అరదండాలూ, బలిమిగా నామీద బడితే. అసలే క్లర్క్‌నీ, అండదండలు లేవు. జీవనాధారం పోతుందని చూసాను. సార్! నేను మోసం చేయలేను. శామ్ తొణక్కుండాఅన్నాడు. నిలబడేచేతులు కట్టుకునేవున్నాడు

నీ వుద్యోగం పర్మినెంట్ చేసిందాయన. నీకా విశ్వాసమన్నా లేకపోయింది. నీకేంత కావాలో చెబితే దిగమడచి విసిరేసి వుండేవాళ్ళం. యేదో చిన్న కాగితం నీ అధీనంలో వున్న రిజిష్టరులో వున్నంత మాత్రాన చాలా గొప్ప పదవిలో వున్నాననుకొంటున్నావేమో. తెలివి తక్కువ అకలెక్కువా నీకు. యీసడించింది విమలాదేవి.

నిర్మలమైన నవ్వు మోహంతో శామ్ అన్నాడు.

మీరేమన్నా పడతాను. మీది పెలగల నెక్లెస్ నీమ్కీ దాచి రిటన్ చేయటానికిష్టపడడం లేదని నలుగురెదుటా అన్నప్పుడు, యిల్లంతా సోదా చేసుకోమన్నాను!

రోషంతో విమలాదేవి లేచింది. నవ్వులాటకన్నాను. ఆది సాకుగా తీసుకుని కక్ష సాధిస్తావా? అని మీదికి పోయింది.

భర్తలాగి కూచో బెట్టాడు. శామ్! నువ్వు తీసుకో తగ్గ వాడివే. ఇదుగో బ్లాంక్ చెక్. అంకె వెయ్యి వంతకం చేయించుకో. జేబులోని చెక్‌బుక్ పెన్ తీసాడు కాంతారావు.

శామ్ వెనక్కడుగేసాడు. మీరడిగేది నాయింట్లోలేదు సార్! అఫీసులో వున్నది. నామీద గట్టి నిఘా వున్నది. ఇంటి ముందు కాపలా. అఫీస్‌మీద కళ్లుంచి నిలబడ్డారు. వాళ్లందరికీ నన్నప్పగిస్తున్నారు. సారీ.

విన్నవారికి చెమటలు పట్టినై, సీలింగ్ నించి వేళాడుతున్న వదిహేను కాండిల్స్ బల్బ్ అగ్ని గోళమల్లే, శామ్ యముడల్లే ను తోచారు.

విమలాదేవి పక్కకి చూసింది. నిమ్మీ నిద్రకళ్ళతో ద్వార బందంని అనుకుని నించుని కనిపించింది.

విమలాదేవి లేచి వెళ్ళి నిమ్మీ భుజాలమీద చేతులేసింది. నిర్మలా శామ్‌కి నువ్వయినా చెప్పు.

ఇందాకటినించీ యెవరూ గమనించని, దంతపు పెట్టె తాను లేచిన కుర్చీలోంచి తెచ్చి నిమ్మీ పాదాల దగ్గరుంచింది.

నీ తెలివితేటలూ, మంచితనమూ తెలిసిగూడా నొప్పించాను. అదంతా మరిచిపో. సాటి స్త్రీని. మీకు పోయేదేమీ లేదు మేము పట్టుబడితే తలతీసేసినట్టే. నలుగురిలో నగుబాటు కంటే చావే నయం. ఆఫీసర్ల ఆత్మహత్యలు వినేవుంటావు. నా స్థితిలో నువ్వుంటే యేమి చేస్తావు. తరువాతేదో అంటున్నది గానీ, నిర్మలకేమీ వినబడలేదు. విమలాదేవి చేతులు నిర్మల చెంపలు తాకి

బుజాలు తాకి జారిసై ఆమె తలా చేతులూ తన బొటన వేళ్లు తా కేప్పటికి నిమ్మికి వళ్ళుఝులు మన్నది. నిద్ర వదలింది. రవ్వల నగలు వెలగల చీరా, హోదా యివన్నీ యిలా చేయించగల వంటే నమ్మకం కలగలేదు.

మీరింత పని చేసి నన్ను చిన్నబుచ్చుతున్నారు. తగిన విధంగా అడిగితే మీక్కావలసింది అయనే యిస్తారు. లేవదీసి పెట్టె చేతికందించి.

అదే క్షణంలో కాంతారావుగారు వంగక ముందే శామ్ ఆపేయ గలిగాడు.

చాలా తప్పుపని చేస్తున్నారు సార్! నన్నింటబ్బంది పెడు తున్నారు సార్! నేను సామాన్యుడిని. మీ కిటువంటి స్థితి రా కుండా వుండాలనే యెన్నోసార్లు మొత్తుకుని చీవాట్లు తిన్నాను. మీకిటువంటి పరిస్థితి రావటానికి కారకులైనవారు హితులుగా తోచారోనాడు. విశ్వాసం కలిగి వుండాలనే నేను ప్రయత్నిం చాను. నన్ను చాలా చిక్కున బెట్టారు అన్నాడు.

రుమాలులో కళ్లు తుడుచుకుని, కళ్ళజోడు తగిలించు కున్నాడు కాంతారావు. ఒకనాడు ప్యూనల్లే, క్లర్కల్లే, డ్రైవరల్లే కనిపించినవాడు నేడు పుదాత్తుడుగా కనబడుతున్నాడు. అనుభ వించిన వైభవమంతా మురికి కూపమల్లే తోచింది.

అందరితో రాజీపడే వచ్చాము. శామ్! కీ నీదగ్గరే వున్నది మా వెంట రా. పని కాగానే నిన్నింట్లో దింపి మేము చీకట్లో కలిసిపోతాం. నిన్నెక్కడా యిరికించను, యెవరికీఅప్పగించను

## 10

యెక్కడున్నావే గొంగళీ? అంటే వేసిన చోటే వున్నాను కంబళీ. అన్నదిట. మనకు ఫలం దక్కలేదు ప్రియురాలా! సమయానికి నీవుగూడా కరిగి నీరై, ద్రవించిన హృదయంతో పెట్టె తిరిగి యిచ్చేశావు నిమ్మీ. కారు నగలూ వచ్చేవి జాలిగా ప్రేమగా చూస్తూ శామ్, నిమ్మీ తల నిమిరాడు.

వంటింటి ముందు వరండాలో కూచుని, పొద్దుటి లేత ఎండ వెచ్చదనం అనుభవిస్తూ, టీ సేవిస్తున్నారిద్దరూ. పిల్లలిద్దరూ వుప్మా తింటున్నారు.

సన్నని మంచు తెర వేసినట్టున్నది. దానిలోంచి సూర్య కిరణాలు, వెండి బద్దీలలాగా, బంగారు తీగెలలాగా, మందార పూలలోని కోంజీల్కాలలాగా వరండాలో వున్న వాడిమీద పడుతు న్నాయి. నైట్‌క్వీన్. పారిజాతం, సంపెంగ, జాజి గుబాళిస్తు న్నాయి.

యేదో మీరు సంపాయించి యిచ్చిన దాంట్లో మిగుల్చు కుని తాహతుకొద్దీ వస్తువు కొనుక్కుందామని ఆశించడం గూడా తప్పే? కారెట్టా వస్తుందండీ? సన్నని గాజుల జత వస్తుందేయో అన్నది నిమ్మీ.

అక్కడే పొరపాటు బడ్డావు. పెట్టి తీసి చూడాల్సింది. ఘల్లున ఒళ్ళో బడేవి. అన్నీ డైమండ్సే. శామ్ చప్పరించి కప్పు కిందుంచేశాడు.

అమ్మో! గుండెలమీద చేతులేసుకున్నది.

ఆమె విప్పారిన కళ్ళు జూసి అతను నవ్వాడు.

అంత గండ కత్తెరొచ్చిందా మెడ మీదకి?

వస్తే వే గదూ కాళ్ళ బేరానికొచ్చింది.

మీరు మాట నిలబెట్టుకున్నారే! అని నవ్వి, అయితే వాళ్లు యింకా సంపాయించి వుండాలి అన్నది,

వుంటే వుండొచ్చు కానీ, కొత్తనీరొచ్చి పాత నీటిని గూడా కొట్టుకు పోయింది.

పోన్లెండి. యిచ్చేస్తే యిచ్చేశాను. పిల్లలు పెద్దవాళ్ళయి సంపాయించి యిస్తారు. కాలం ముందుకే పోతుంది. ఆవిడిచ్చినవి వినియోగించుకోటం చాతకావద్దూ, వరీ తెచ్చి పెట్టేవి. అని నవ్వింది.

శామ్ గుండెల్లోని ప్రేమంతా తీయని సెలయేరులా ప్రవహించి నిమ్మిని ముంచెత్తింది.